www.prajasakti.com

# ప్రజాశక్తి

శనివారం 16 ఆగస్టు 2025

5

అన్నమయ్య





ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్

# పేదరికం లేని సమాజాన్ని నిర్మిద్దాం

## - స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ శ్రీధర్, ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు





మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

పేదరికం లేని సమాజాన్ని నిర్మిద్దామని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ మైదానంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కలెక్టర్ చామకూరి శ్రీధర్, ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు, జెసి ఆదర్శ రాజేంద్రన్, డిఆర్‌ఒ మధుసూదన్‌రావు, ఆర్‌డిఒ శ్రీనివాస్, ప్రజప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాఠశాలల విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి రాంప్రసాద్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేసి మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల లక్ష్య సాధనలో ముందంజలో ఉన్నామన్నారు. అభివృద్ధిలో జిల్లాను అగ్రపథంలో నిలిపేందుకు అందరం అంకితభావంతో కృషి చేద్దామని తెలిపారు. నేడు మనం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నమంటే మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, మౌలానా అబ్దుల్ కలాం, ఆజాద్, డాక్టర్ బాబా జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే, అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ లత పాటు ఎందరో అమరవీరులు చేసిన త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఈ జిల్లాకు చెందిన ఈ ప్రాంత వాసులు యర్రపురెడ్డి ఆదినారాయణరెడ్డి, బి.గంగ్రయుడు, టి.చంద్రశేఖర్‌రెడ్డి సేవలు మరువలేమన్నారు. రాష్ట్ర నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషి చేద్దామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఎన్నికలు మేనిఫెస్టో ఇచ్చిన సూపర్ సెక్స్ పథకాలను అమలు చేస్తున్నరన్నారు. మహిళల సంక్షేమానికి మొదట ప్రాధాన్యం ఇచ్చి ముఖ్యమంత్రి స్త్రీశక్తి పథకాన్ని నేడు ప్రారంభిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలిపేలా స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించామన్నారు. పేదరిక నిర్మూలమే భాగంగా దిమాస్పూర్తితో ప్రభుత్వ, ప్రైవేటు ప్రజలలో భాగస్వామ్యంతో పి4 కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి బిడ్డకు చదువు నిమిత్తం రూ.15 వేల ఆర్థిక సాయాన్ని తల్లికి వందనం పథకం ద్వారా అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన 18 రోజులకే పింఛన్లు చరిత్రలోనే తొలిసారిగా వేయి పెంచి ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను రూ.4 వేలు ఇస్తున్నామన్నారు. నిరుపేదల కూలి నాలి చేసుకునేవారు ఆకలితో ఉండకూడదని లక్ష్యంతో ప్రభుత్వం అన్న క్యాంటీన్ పొన్నారా ప్రారంభించామన్నారు. పిఎం సూర్యా ఘుర్ ముత్తు బిజిలి యువజన పథకం ద్వారా గృహ వినియోగదారుల తమ ఇల్లు పైకప్పులపై సోలార్ రూటు టాప్లను ఏర్పాటు చేసుకుని విద్యుత్తును ఉచితంగా వినియోగించడమే కాకుండా గ్రిడ్‌కి పంపిణీ చేయవచ్చన్నారు. జిల్లాలో రూ.6210 కోట్లతో 2076 కిలోమీటర్ల మేర చేపట్టిన 8 జాతీయ రహదాలను నిర్మాణపుణ వేగవంతం జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు యువత క్రీడలపై కూడా దృష్టి పెట్టి రాణించేలా ప్రభుత్వం ప్రోత్సహించిందన్నారు. రైతు వేసుకున్న ప్రతి పంటను ఈక్రా బుకింగ్ చేయించడం ద్వారా



పోలీసు గౌరవవందనం స్వీకరిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

మస్తాల్లో తాలూకా పెట్టుబడి రాయితీ పంటలను బీమా పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మెగా డిఎస్‌సి నిర్వహించి 16 వేల పైగా టీచర్ పోస్టులు త్వరలో భర్తీ చేస్తామన్నారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటిని నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం క ృషి చేస్తున్నన్నారు. జిల్లా కేంద్రంగా ఏర్పడిన రాయచోటి పట్టణాన్ని ప్రభుత్వ సహకారంతో అన్ని విధాల అభివ ృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు రాయి చుట్టూ చేపట్టిన క్రికెట్ స్టేడియం, శిల్పారామం, నగరవనం నిర్మాణ పలను త్వరగా పూర్తి చేసేందుకు చర్ల తీసుకున్నామన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణలో మౌలిక సదుపాయలు కల్పనగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుందని తెలిపారు. జిల్లాలో అభివృద్ధి సంక్షేమం పథకాలను ప్రజలకు అందించేందుకు సాయి శక్తులకు కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులు, కలెక్టర్, ఎస్‌పి, జిల్లా స్థాయి అధికారులకు అభినందనలు తెలిపారు.

**స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు సత్కారం :** మంత్రి, కలెక్టర్, ఎస్‌పి, జెసి స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా సన్మానం చేశారు. రైల్వేకోడూరుకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులు కీర్తిశేషులు రామలింగరాజు కుమారుడు రాధాకృష్ణ రాజు, టి.సుండుపల్లెకు చెందిన కీర్తిశేషులు ఎర్రపురెడ్డి ఆదినారాయణరెడ్డికుమారుడు ఎర్రపురెడ్డి శివరామిరెడ్డి కుటుంబ సభ్యులకు సన్మానం చేశారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:** ఇదే మన భారతం అనే గీతానికి సంబేపల్లి కెజిబివి స్కూల్‌కు చెందిన విద్యార్థినులు చేసిన నృత్యం, నమో భారతం అనే గీతానికి రాజంపేట బిసి వెల్ఫేర్ హాస్టల్‌కఉ చెందిన విద్యార్థినులు చేసిన నృత్యం, దేశ సైనిక పాటవాన్ని కలికిరి సైనిక్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన, రామసముద్రం మండలంలోని మట్లవారిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు కోలాటం, రాయచోటి ఎపిటిడబ్ల్యూఆర్ఎస్ దేశభక్తి గీతం గ్రూప్ డాన్స్ ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నాయి.

**ఉత్తమ శకటాలుకు బహుమతులు :** జిల్లా అభివృద్ధిని ప్రతిబింబించేలా వివిధ ప్రభుత్వ శాఖలు ప్రగతి శకటాలను ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శనలతో పౌరసరఫరాల, రాయచోటి మున్సిపాలిటీ శకటానికి మొదటి బహుమతి, రాష్ట్ర రోడ్డు రవాణా శకటానికి ద్వితీయ బహుమతి, పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షశకటానికి తృతీయ బహుమతి, జిల్లా నీటి యాజమాన్యం సంస్థ (ప్రత్యేక బహుమతి)లుగా బహుమతులను గెలుచుకున్నాయి

**పోలీసు జాగిలం విన్యాసం :** పోలీసు జాగిలం చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అగ్నిప్రమాద సమయాలు, నేరస్తులు వదిలి వెళ్లిన వస్తువులను పట్టుకోవడం, పేలుడు పదార్థాలను, నేరస్తులను గుర్తించడం, ఎర్రచందనం వాహనాల గుర్తింపు, స్టెంట్ జంప్, తదితరాలు చూపర్లను సంభ్రమాశ్చర్యాలకు గురి చేయగా ప్రతి ఒక్కరూ చప్పట్లతో అభినందించారు.



సీనియర్ సిటిజన్‌ను సన్మానిస్తున్న మంత్రి, కలెక్టర్, ఎస్‌పి, జెసి



విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు



నృత్యం చేస్తున్న విద్యార్థినులు



మొదటి బహుమతి పొందిన పౌరసరఫరాల, మున్సిపాలిటీ శాఖల శకటం



మంత్రి రాంప్రసాద్‌రెడ్డి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న డిఆర్‌ఒ మధుసూదన్‌రావు

# ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో, స్వచ్ఛంద సంస్థ ద్వారా సమాజానికి ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి, పోలీసు శాఖలోని సిబ్బంది, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పుస్కరించుకుని ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. శుక్రవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. మంత్రితో పాటు కలెక్టర్ శ్రీధర్, ఎస్‌సి విద్యా సాగర్ నాయుడు, జెసి ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల అధిపతులు ఉన్నారు.



జిల్లా విద్యా శాఖాధికారి సుబ్రమణ్యం



జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకట్



విద్యుత్ శాఖ ఎస్ఇ చంద్రశేఖర్‌రెడ్డి



ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ప్రసన్నకుమార్



డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్య నారాయణ



జిల్లా క్రీడల శాఖ అధికారి గౌస్‌బాషా



ఎపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి



జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుభాషిణి



జిల్లా టూరిజం అసిస్టెంట్ డైరెక్టర్ నాగభూషణం



మార్కెట్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ త్యాగరాజు



పీలేరు ఎపిఎస్ ఆర్‌టిసి డిపో మేనేజర్ నిర్మల



జిల్లా వ్యవసాయ శాఖాధికారి శివనారాయణ



జిల్లా అదనపు ఎస్‌పి వెంకటాద్రి



రాయచోటి డిఎస్‌పి కృష్ణ మోహన్



రాయచోటి అర్బన్ సిఐ వెంకట చలపతి



వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి కృష్ణ కిషోర్

# మహిళలకు ఆర్థిక భరోసా

## - 'స్త్రీశక్తి' ప్రారంభోత్సవంలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం (స్త్రీ శక్తి) హామీ అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి బస్టాండ్ ప్రాంగణంలో మంత్రి కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్‌లతో కలిసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. మహిళలకు జీరో టికెట్ ఇచ్చి మహిళా మణులకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించి ర్యాలీగా బంగ్లా సర్కిల్ వరకు నడుచుకుంటూ వచ్చి బస్సులను కదిరి, కడప తదితర ప్రాంతాలకు ప్రయాణింప చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారన్నారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఆధార్, రేషన్ కార్డు, ఓటర్ ఐడిలలో ఏదో ఒకటి చూపించి కండక్టర్ జారీ చేసే జీరో ఫేర్ టికెట్‌తో ప్రయాణించవచ్చన్నారు. ఆర్టీసీలోని 8,458 బస్సుల్లో మహిళలు, యువతులు రాష్ట్ర వ్యాప్తంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. మహిళలు ప్రయాణాలకు అయ్యే ఖర్చును ఇతరత్రా ఉపయోగాలకు వినియోగించుకోవచ్చన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న బస్సులతో మొదలు పెట్టి, అవస రం మేరకు భవిష్యత్తులో పల్లె వెలుగు కొత్త ఎసి బస్సుల్లో కూడా ప్రయాణిం చేందుకు వీలుగా ముఖ్య మంత్రి ఆలోచిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గత సంవ త్సర కాలంలో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లులకు తల్లికి వందనంతో పాటు దీపం-2లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి దేనని తెలిపారు. ప్రభుత్వం మహిళల పక్షపాతి అని మహిళలు రథసారదులుగా ఉండాలన్న ఉద్దేశంతో మహిళల అభివృద్ధి కోసమే అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతోందన్నారు. ఎవరిపై ఆధార పడకుండా డ్వాక్రా సంఘాల మహిళలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆనాడే నిర్ణయం తీసుకొని ఆర్థిక స్వాలంబన కల్పించారన్నారు. కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ఉచిత ప్రయాణ స్త్రీ శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు పెద్ద ఎత్తున కృషి చేసిం దన్నారు. ప్రయాణికులకు ఏ విధమైన ఇబ్బం దులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను సూచించారు. మహిళా ప్రయాణికుల పట్ల సంస్థ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడా ఏవిధమైన ఫిర్యాదులు రాకూడదని స్పష్టం చేశారు. ఆర్టీసీ సిబ్బందితో సమావేశాలు నిర్వహించి, జాగ్రత్తగా విధులు నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రశేఖర్, డిపో మేనేజర్ రాము, ఆర్‌డిఒ శ్రీనివాసులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**పీలేరు :** ప్రభుత్వం మహోన్నత ఆశయంతో ప్రవేశ పెట్టిన ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి తెలిపారు. పీలేరు ఆర్టీసీ బస్టాండులో ఆయన స్త్రీ శక్తి ఉచిత బస్సు సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తే దుర్వినియోగం చేస్తారని ప్రతిపక్షాలు, సోషియల్ మీడియాలో కొందరు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలు అలాంటి ఆరోపణలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. పీలేరు నియోజకవర్గ దాహార్తి తీర్చేందుకు కడప జిల్లా గండికోట జలాశయం నుంచి పైపులైన్ల ద్వారా నీటి సరఫరా చేసే ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి ఇప్పటికే రూ.2 వేల కోట్లు కేటాయిం చారని, త్వరలోనే ఆ పనులు ప్రారంభమ వుతాయన్నారు. కూటమి ప్రభుత్వం కొలువైన తరువాత పీలేరులో మహిళలపై దురాగతాలు, భూకబ్జాలు, కాలనీ ఇళ్ల స్థలాల విక్ర యాలు, ఇసుక అక్రమ అమ్మకాలు పూర్తిగా అరికట్టామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జంగమ కార్పొ రేషన్ చైర్మన్ వాసునూరి చంద్రశేఖర్, డిఆర్‌డిఎ పీడీ సత్య నారాయణ, పీలేరు డిఎం నిర్మల, ఎఎంసి చైర్మన్ పురం రామ్మూర్తి, సింగిల్ విండో అధ్యక్షుడు యల్లెల రెడ్డప్పరెడ్డి, ఆర్‌టిసి కార్మిక సంఘ నాయకులు అమరనాదరెడ్డి, కోటపల్లి శ్రీనాథరెడ్డి, టిడిపి నేతలు కోటపల్లె బాబు, డాక్టర్ మల్లెలరెడ్డి బాష, శ్రీకాంత్‌రెడ్డి, నల్లారి రియాజ్, సాధన, లక్ష్మీకాంతమ్మ, రహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# 'సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేయండి'

ప్రజాశక్తి-రాయచోటి

సమన్వయంతో జిల్లా యంత్రాంగమంతా జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ బంగ్లాలో ఆహ్లాదకరమైన వాతావరణంలో కన్నుల పండువగా అట్ హోమ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అధికారులందరూ సమన్వయంతో విజయవంతం చేసినందుకు అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంగా జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో అన్నమయ్య జిల్లాను రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఓ ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో సమర్థవంతంగా పని చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేందుకు ప్రతి అధికారి సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. రాబోయే రోజులలో అన్నమయ్య జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలన్నారు. తేనేటి విందులో కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లె సబ్ కలెక్టర్ కళ్యాణి రాజంపేట సబ్ కలెక్టర్ భావన, బదిలీపై వెళ్లిన సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, రాయచోటి ఆర్‌డిఒ శ్రీనివాస్, డిఆర్‌ఒ మధుసూదన్ రావు, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తంబళ్లపల్లి టిడిపి ఇన్‌చార్జి జయచంద్రరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఎట్ హోమ్ కార్యక్రమంలో మంత్రి, కలెక్టర్, ఎస్‌పి, జెసి, సబ్ కలెక్టర్లు

# అమరవీరుల త్యాగ ఫలితమే నేటి స్వేచ్ఛా జీవనం

**ప్రజాశక్తి యంత్రాంగం**


జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న రాజంపేట సబ్ కలెక్టర్ భావన

**రాయచోటి :** స్థానిక కలెక్టరేట్ ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి జాయింట్ ఆదర్శ రాజేంద్రన్ పులమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనాన్ని స్వీకరించి విద్యార్థులకు చాక్లెట్లు పంచిపెట్టారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మన దేశ స్వాతంత్రం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన ఎందరో మహనుభావులను గుర్తు చేసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు. **రాజంపేట అర్బన్** : 79 సంవత్సరాల కాలంలో భారత దేశం ఎంతో ప్రగతి సాధించింది దని, భారతీయులుగా మనం పుట్టడం మనందరికే గర్వ కారణమని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్ భావన తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయం నందు త్రివర్ణ పతాకావిష్కరణ చేశారు. పోలీసులు, స్కౌట్, ఎన్‌సిసి విద్యార్థులతో గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వతంత్ర సిద్ధికి కృషి చేసిన అల్లూరి సీతారామరాజు, భోగరాజు, ఎర్రప రెడ్డి ఆదినారాయణ రెడ్డి వంటి స్వతంత్ర యోధులను, ఉద్యమాలను, వీరమాతలు యోధురాళ్లను, స్థానిక స్వాతంత్ర యోధులను అనునిత్యం స్మరించుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా బొప్పాయి గిరాకీ తగ్గ సాయం అందిస్తు న్నామన్నారు. అనంతరం పాఠశాలల విద్యార్థులు మరియు శివ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో భాగంగా పలు శాఖలకు చెందిన అధికారులకు ప్రశంసా పత్రాలను బహుకరించారు. **రాయచోటి వైసిపి కార్యాలయంలో..** వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని, వారి బాటలో నడవాలని వారు ప్రతినబూనారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, జడ్‌పిటిసి వెంకటేశ్వర్‌రెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షుడు నవాజ్ అలీ, సీనియర్ నాయకులు అఫ్జల్ అలీఖాన్, కౌన్సిలర్లు కొలిమి చాన్‌బాషా, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్‌రెడ్డి, ఫయాజ్ అహమ్మద్ పాల్గొన్నారు. **పీలేరు:** పీలేరులోని న్యాయస్థానాలు, అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలు, పోలీస్ స్టేషన్ లో జాతీయ జెండాలను ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. స్థానిక కోర్టు సముదాయంలో 11వ అదనపు జిల్లా జడ్జి మహేష్, సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐలు, , రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ శివకుమార్, ఎంపిడిఒ కార్యాలయంలో వైస్ ఎంపిపి హరితా వెంకటరమణ, ఎంపిడిఒ శివశంకర్, ఎపిఎస్‌పిడిసిఎల్ కార్యాలయంలో ఇఇ, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్షులు వగళ్ళ చంద్రారెడ్డి, విశ్రాంత సైనికోద్యోగుల సంఘం కార్యాలయంలో సంఘ నాయకులు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. విద్యా సంస్థల్లో విద్యార్థులు వివిధ రకాల వేషభూషణల్లో కార్యక్రమాలకు హాజరయ్యారు. విద్యాలయాల్లో పిల్లలకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. వక్తలు స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేకతను చాటారు. వివిఎన్ సిద్ధార్థ విద్యాసంస్థలు, శ్రీభువన విద్యాలయం, సాధన చిల్డ్రన్స్ అకాడమీ కరస్పాండెంట్లు వడ్డమూడి మాధవి, ఉమా రమాదేవి, వినుత ఆధ్వర్యంలో వారి వారి విద్యాసంస్థల్లో విద్యార్థులు జాతీయ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల ఆహార్యంలో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** మండలంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. విద్యార్థులు చేపట్టిన తిరంగ ర్యాలీ దేశభక్తిని చాటింది. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలలో, పాఠశాలల యందు జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. తాహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ తహస్విని, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి నరసింహులు, వైస్ ఎంపిపి జయప్రకాష్ రెడ్డి, ఎంపిడిఒ రమేష్ బాబు జెండాను ఆవిష్కరించారు. ఎస్ఐ తిప్పేస్వామి, ఎంఇఒలు పద్మావతి, నారాయణ, మండల అధికారులు వారి కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు. గ్రామ సచివాలయాల్లో సర్పంచులు జెండాను ఆవిష్కరించారు. జడ్‌పి హైస్కూల్లో హెచ్‌ఎంలు జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలాలను విద్యార్థులకు వివరించారు. **వీరబల్లి :** మండల పరిధిలో 12 గ్రామాల్లో ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, విద్యార్థులకు స్వీట్లు ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. **గాలివీడు :** మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. **రైల్వేకోడూరు :** డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలో ని అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అసోసియేట్ డీన్ డాక్టర్ పిటి శ్రీనివాస్ పతాకావిష్కరణ చేశారు. డాక్టర్ ముకుంద లక్ష్మి, డాక్టర్ సయ్యద్ సదరున్నీషా, డాక్టర్ గిరిధర్ కృష్ణ ప్రసంగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ హరి మల్లికార్జున రెడ్డి, డాక్టర్ నిశ్చల , అధ్యాపకులు డాక్టర్ లలిత, డాక్టర్ దీప్తి పాల్గొన్నారు. టిడిపి కార్యాలయం వద్ద కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి, జనసేన పార్టీ కార్యాలయం వద్ద ప్రభుత్వ ఆరవ శ్రీధర్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ అమర్నాథ్, సిబ్బంది జాతీయ జెండా ఎగరవేశారు. ఎంపిడివో కార్యాలయం వద్ద వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి ఎంపిడిఒ నాగార్జునరావు, పంచాయతీ కార్యాలయం వద్ద ఇఒ ప్రసాద్ రావు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శివశంకర్ రాజు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. **మదనపల్లె అర్బన్ :** వాడవాడలా ఘనంగా స్వాతంత్ర దినోత్సవం ఘనంగా జరిగాయి. ఎంపిడిఒ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, ఉర్దూ మున్సిపల్ హై స్కూల్, నక్కలదిన్నె ఈద్గా, టిప్పు సుల్తాన్ మైదానం, వివేకానంద మున్సిపల్ హై స్కూల్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి , మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల , జూనియర్ ప్రభుత్వ బాలికల కళాశాల, బీటీ కళాశాల తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వేడుకల్లో వక్తలు

## వాడవాడలా ఎగిరిన త్రివర్ణ పతాకం

**ఈనాడు మనందరం సంతోషంగా ఉన్నామంటే ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే కారణమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో మూడు రంగుల జెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో అశువులుబాసిన నాయకులను స్మరించుకున్నారు.**

**మదనపల్లి మిట్స్‌లో..** మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాన్సలర్, ఫౌండర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్‌చౌదరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు టెక్నాలజీ అభివృద్ధిని సద్వినియోగం చేసుకోవాలని, గ్లోబల్ స్థాయిలో రాణించేందుకు ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధనలు చేయాలని ఆయన సూచించారు. మిట్స్ గ్లోబల్ స్థాయికి చేరుకోవడమే తమ లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో ప్రో చాన్సలర్ నాదెళ్ల ద్వారకనాథ్, ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్, ఫిజికల్ డైరెక్టర్ దామోదరన్, ఎన్ఎస్ఎస్ లెఫ్టినెంట్ డాక్టర్ నవీన్‌కుమార్, ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ సమీనా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో ఇన్‌ఛార్జి న్యాయమూర్తి కీర్తన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయంలో డిటి నవీన్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి అనసూయమ్మ, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఉమాశంకర్‌రెడ్డి, ఎంఆర్‌సిలో ఎంఇఒ త్యాగరాజు, సిహెచ్‌సిలో ప్రభుత్వా సుపత్రిలో మెడికల్ ఆఫీసర్ తేజశ్రీ జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టారు. **రామాపురం:** స్వాతంత్ర దినోత్సవం వేడుకలను జరుపుతున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు. డిప్యూటీ తాసిల్దార్ కృపావతి, ఎంపిడిఒ కార్యాలయంలో మండల ఉపాధ్యక్షులు రవిశంకర్ రెడ్డి. ఎంపిడిఒ జాషువా. పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకట సుధాకర్‌రెడ్డి, ఎంఆర్‌సిలో ఎంఇఒలు రామకృష్ణుడు, జయచంద్రుడు, ఉపాధి కార్యాలయంలోఎపిఒ పెంచలయ్య, వెలుగు కార్యాలయంలో ఎంపిఎం దేవసేన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వినోద్‌కుమార్, దివ్యశ్రీ డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల. ఆదర్శ పాఠశాల . కస్తూర్బా బాలికల పాఠశాల ఏ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపల్‌శ్యామలాదేవి, రామకృష్ణ, పుష్పలత జాతీయజెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. **బి.కొత్తకోట :** పట్టణంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ అధ్యక్షులు లక్ష్మీ నరసమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి ,మండల ఉపాధ్యక్షుడు ఖాదరవల్లి, ఎంపిటిసి రామ సుబ్బారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణవేణి, మండల విద్యాశాఖ అధికారి రెడ్డిశేఖర్, గంజిమోహన్, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. **వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..** స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని కొనసాగిద్దామని వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి ఎన్.క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం మనం నేడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అన్నారు.ఎందరో మహానుభావులు అందరికీ పాదాభివందనాలు తెలుపుతూ మాతృభూమి స్వతంత్రం కోసం తమ ధన,మాన ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన వారిని స్మరించుకుంటూ వాకర్స్ ప్రాంగణంలో ఘనంగా జెండా వందనం నిర్వహించడం జరిగిందన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలిగి స్వాతంత్ర సమరయోధుల త్యాగాన్ని వృధా కాకుండా చూడాలని తెలిపారు. **చిన్నమండెం :** మండల పరిధిలోని అన్ని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేశ స్వాతంత్రం కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడలలో నడవాలని, దేశభక్తిని పెంపొందించుకొని, క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. పోలీస్ స్టేషన్, తహశీల్దార్ కార్యాలయం, మండల అభివృద్ధి కార్యాలయం, మండల పరిధిలోని అన్ని సచివాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. **నందలూరు:** అమరవీరుల త్యాగ ఫలితమే స్వాతంత్రం అని నందలూరు ఇన్‌ఛార్జి జూనియర్ సివిల్ జడ్జి రాజన్ ఉదయ ప్రకాష్ పేర్కొన్నారు.మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు ఇన్చార్జి జూనియర్స్ సివిల్ జడ్జ్ రాజన్ ఉదయ ప్రకాష్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, ఎంపిడిఒ రాధాకృష్ణన్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అమరేశ్వరి,, ఎస్సై మల్లికార్జున రెడ్డి, నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జంబు సూర్యనారాయణ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమాలలో నందలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహులు, న్యాయవాదులు, పోలీసులు, రెవిన్యూ, సచివాలయ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.: **కలికిరి:** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సైనిక్ స్కూల్ లో ప్రిన్సిపల్ సిఎస్ పరదేశి జెండా ఎగురు వేసి విద్యార్థుల చే సైనిక వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది నిస్వార్థ నాయకులు త్యాగఫలమే ఈరోజు స్వతంత్ర ఫలాలను ప్రతి ఒక్కరూ అనుభవిస్తున్నామని, వారిని ఆదర్శంగా తీసుకొని నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు దేశభక్తి, దేశ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని, అప్పుడే భారతీయుల విలువ ప్రపంచానికి తెలుస్తుందని అన్నారు. బిఎస్ఎఫ్, సిఆర్పిఎఫ్, కలికిరి జెఎన్‌టియు కళాశాల ప్రిన్సిపల్ ఎం వెంకటేశ్వర్లు, కలికిరి ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి నూర్జహాన్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హరికుమార్, కలికిరి పోలీస్‌స్టేషన్‌లో సిఐ అనిల్ కుమార్, ఇండియన్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ ఆదినారాయణరెడ్డి, అక్షర, తపస్య, సిద్ధార్థ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ, ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ అంజలీదేవి ఆధ్వర్యంలో జెండా ఎగురువేసి ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం అన్ని పాఠశాలల లోని విద్యార్థులు కలికిరి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.


నిమ్మనపల్లెలో తిరంగ ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, అధికారులు


కలకడలో జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తున్న ఎంపిపి శ్రీదేవిరవికుమార్, నాయకులు


పీలేరు :జాతీయ జెండా ఎగురవేస్తున్న 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి


తంబళ్లపల్లి : దేశ నాయకుల వేషధారణలో అలరించిన చిన్నారులు


మదనపల్లి మిట్స్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న విజయభాస్కర్ చౌదరి


రైల్వేకోడూరు : జెండా వందనం చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

## ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

**రాయచోటి/యంత్రాంగం:** జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో, స్వచ్ఛంద సంస్థ ద్వారా సమాజానికి ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పుస్కరించుకుని ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. శుక్రవారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ చామకూరి శ్రీధర్, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, మదనపల్లి సబ్‌కలెక్టర్ కల్యాణి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.


సుండుపల్లి ఎంఇఒ రవీంద్రనాయక్


రాజంపేట తహశీల్దార్ పీర్‌మున్నీ


వీరబల్లి హౌసింగ్ ఎఇ వెంకటేశ్వర్లు


డిప్యూటీ డిఎంహెచ్‌ఒ సానే శేఖర్


పుల్లంపేట :డాక్టర్ మనోజ్ చంద్ర


పీలేరు ఎపిఎండిసి ఇఇ చంద్రశేఖర్‌రెడ్డి


కలకడ ఎస్ఐ రామాంజనేయులు


నిమ్మనపల్లి ఎస్ఐ తిప్పేస్వామి


రామాపురం ఎస్ఐ సుధాకర్‌రెడ్డి


నిమ్మనపల్లి కానిస్టేబుల్ శివ


పుల్లంపేట ఎస్ఐ శివకుమార్


స్కౌట్స్ మాస్టర్ గురునాథరెడ్డి


వైసిపి కార్యకర్త కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే అనుచరులు

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాశక్తి - బి.కొత్తకోట**

మృతి చెందిన వైసిపి కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి అండగా నిలిచారు. కురబలకోట మండలం, వనమరెడ్డి గారిపల్లి పంచాయతీ, గడ్డెత్తుపల్లికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు స్వర్గీయ దేవరింటి కృష్ణప్ప కుమారుడు దేవరింటి శివ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. శివ పిల్లల చదువుల నిమిత్తం గతంలో ఇచ్చిన హామీ మేరకు స్థానిక మండల ,గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు ద్వారా శుక్రవారం రోజు రూ.2లక్షలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివ వైసిపిలో చాలా చురుకుగా పనిచేవాడని అన్నారు. అటువంటి నిజాయితీ గల కార్యకర్తలను కోల్పోవడం బాధాకరమన్నారు. అతని కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్పష్టం చేశారు. నియోజక వర్గంలో వైసిపి నాయకులు, కార్యకర్తలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు.

## టిడిపిలో భగ్గుమన్న గ్రూపు విభేదాలు

**- ఇద్దరు టిడిపి నాయకులపై దాడి**

**ప్రజాశక్తి మదనపల్లె అర్బన్**

తంబళ్లపల్లె టిడిపిలో గ్రూపు విభేదాలు భగ్గుమన్నాయి. మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ వర్గీయులపై ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి వర్గీయలు విచక్షణా రహితంగా దాడి చేశారు. ఈ ఘటన మండలంలోని బెంగుళూరు రోడ్డు, చిప్పిలి వద్ద జరిగింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. పెద్దమండ్యం మండలం, అవికె నాయక్ తండాకు చెందిన టీడీపీ సర్పంచ్ నటరాజ్ నాయక్, ములకలచెరువు మండలం, మద్దినాయుని పల్లె పంచాయతీ, నాయునివారిపల్లెకు చెందిన తంబళ్లపల్లి నియోజకవర్గ ఐటిడిపి సోషల్ మీడియా కన్వీనర్ సాగర్ సొంత పనిమీద బైకులో మదనపల్లె బెంగళూరు రోడ్డుకు వెళ్లారు. వీరిని గమనించిన జయచంద్రారెడ్డి వర్గీయులు కొందరు కర్రలు, ఇనుప రాడ్లు తీసుకొచ్చి మూకుమ్మడిగా వారిపై మూకుమ్మడి దాడి చేశారు. ప్రత్యర్థుల దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితులను స్థానికులు వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందు తున్నారు. ఘటనపై తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసిన ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ

## విద్యార్థులకు దుప్పట్లు వితరణ

**ప్రజాశక్తి-వీరబల్లి**

మండలంలోని గురప్పగారిపల్లె పంచాయతీ కొత్తవడ్డేపల్లిలో ప్రాథమిక, అంగన్వాడీ కేంద్రంలోని విద్యార్థులకు అదే పంచాయతీ కోనేటి వాడ్లపల్లికి చెందిన ఆర్.రామకృష్ణంరాజు ఆధ్వర్యంలో శుక్రవారం దుప్ప ట్లు వితరణగా ఇచ్చారు. దుప్పట్లను స్వాతంత్ర దినోత్సవం రోజున శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత నాయన మాట్లాడుతూ ప్రతి ఏటా విద్యార్థులకు వసతులు కల్పించాలనే లక్ష్యంతో పెట్టుకుని పాఠశాల విద్యార్థులకు అవసరమైన వస్తువులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్లుగా ఇప్పటికే పలు పాఠశాలలో ఇచ్చామని చెప్పా రు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త దుర్గా, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**ప్రజాశక్తి-కలికిరి**

మండల కేంద్రం కలికిరి లోని సిద్దార్థ స్కూల్లో ముం దస్తు కృష్ణాష్టమి వేడుకలు కరస్పాండెంట్ సుధా నంద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని కలిగే ఇంగ్లీష్ సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో విద్యార్థులు శ్రీకృష్ణుడు, రుక్మిణి, సత్య భామ, గోపికల వేషాలు వేసి అందరినీ అల్లరించారు. కోలాటలు చెక్కభజనలు మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉట్లు కొట్టే కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా పాల్గొని కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు.


ఉట్టి కొడుతున్న విద్యార్థులు

## రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

**ప్రజాశక్తి-వీరబల్లి**

వృద్ధులకు, రోగులకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి కలదని విఆర్‌డిఎస్ సురేంద్రరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వీరబల్లికి చెందిన శ్రీ దుగ్గనపల్లి కృష్ణారెడ్డి డిగ్రీ కళాశాల వ్యవస్థాపకుడు క్రిష్ణారెడ్డి ఏడవ వర్ధంతిని పురస్కరించుకుని వారి కుమారుడు సురేంద్రరెడ్డి విఆర్‌డిఎస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వృద్దులకు, రోగులకు పండ్లు, రొట్టె పంపిణీ చేశారు. ఆనందం అనేది వ్యక్తుల ద్వార, వస్తువుల ద్వార రాదని మీరు ఇతరులకు సహాయం చేయడం ద్వారానే వస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరూ జీవితంలో సంతృప్తిగా ఉంటూ నలుగురికి సహాయం చేస్తూ నలుగురికి ఉపయోగపడే పనులు చేస్తూ ఆనందంగా గడపడానికి ప్రయత్నం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ఎస్‌డికెఆర్ సిబ్బంది శ్రీను, శ్రీహరి, చౌడప్ప పాల్గొన్నారు.

## లతా ఆస్పత్రి ప్రారంభం

**-పేద ప్రజలకు ఉచిత వైద్యం**

**ప్రజాశక్తి-గుర్రంకొండ**

పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అతి తక్కువ ఖర్చుతో అందించాలని ఉద్దేశంతో పట్టణంలో లతా ఆస్పత్రిని శుక్రవారం ప్రారంభించినట్లు డాక్టర్ గంగాధర్ తెలిపారు. గుర్రంకొండ మండల చుట్టుపక్కల గ్రామాల కోసం ఇసిజి, ల్యాబ్ టెక్నికల్, దంత రూట్ కెనాల్, ఫిజియోథెరపీ జననం వ్యాధులకు ప్రత్యేకంగా డయాబెటి వైద్యం 24 గంటలు అందిస్తామని తెలిపారు.


మాట్లాడుతున్న డాక్టర్ గంగాధర్

# విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

**ప్రజాశక్తి-కలకడ**

మండలంలోని కదిరాయ చెరువు జడ్‌పిహైస్కూల్‌లో గత ఏడాది 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన రెడ్డిప్రియ, నీలాంబరి, కుసుమ విద్యార్థినులకు కదిరాయ చెరువు బ్రాంచ్ పోస్టుమాస్టర్ కమలనాథ్ మొదటి స్థానం సాధించిన విద్యార్థినికి రూ.1116, రెండవ మూడవ స్థానం సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.516 అందించారు. ఈ విద్యా సంవ త్సరంలో కూడా ఇలాగే ఉత్తమ మార్కులు సాధించిన వారికి పారితోషకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అనంతరం అదే గ్రామానికి చెందిన కత్తి రెడ్డమ్మ వెండి బారిన్లు పాఠశాలకు ఇచ్చినట్లు తెలిపారు. ఈ ప్రోత్సాహక బహుమతులను సర్పంచ్ లక్ష్మీప్రసన్న, ఉపస ర్పంచ్ గోపాల్ నాయుడు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జోగేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థినికి నగదు బహుమతి అందిస్తున్న కమలనాథ్


ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ట్రైనీ ఎస్ఐ సుస్మిత

## ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

**ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి**

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని ట్రైనీ ఎస్ఐ సుస్మిత పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లిలోని మూడు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పకుండా ధరించాలని ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డుపైన వెళ్లేటప్పుడు ట్రాఫిక్‌ని చూసుకొని వెళ్లాలన్నారు. మూడు రోడ్ల కూడలిలో ఉదయం, సాయంత్రం జనాలు గుంపులు గుంపులుగా ఉండకూడదని, ట్రాఫిక్ నియంత్రణలు తప్పకుండా పాటించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎఎస్ఐలు మస్తాన్, గోపీనాయక్ కానిస్టేబుల్ నరసయ్య పాల్గొన్నారు.